ఆకట్టుకున్న సంయుక్త కూచిపూడి అరంగేట్రం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 4 : ప్రముఖ నర్తకీమణి, నాట్యగురువు చావలి బాలాత్రిపుర సుందరి శిష్యురాలు సంయుక్త కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన కళాప్రియులను విశేషంగా ఆకట్టుకున్నది. అరంగేట్రంలోనే అద్భుతమైన అంశాలను ప్రదర్శించింది. ఆదివారం రవీంద్ర భారతి మెయిన్‌హాల్‌లో కూచిపూడి నృత్యపాఠశాల అభినయవాణి నృత్యనికేతన్‌లో శిక్షణ పొందిన సంయుక్త కూచిపూడి నాట్య ప్రదర్శనకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో శైలజారామయ్యర్(ఐఏఎస్), డాక్టర్ అరుణ బిక్షు, డాక్టర్ స్వర్ణలత, వెంపటి చినసత్యం కుమార్తె బాలా హాజరయ్యారు.

త్వరలో స్పోర్ట్స్‌మీట్

అబిడ్స్, ఫిబ్రవరి 4 : నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యుల కోసం త్వరలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు సబ్ కమిటీ సలహాదారులు మంజిత్‌రెడ్డి, కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. ఆదివారం వారు స్థానిక గాంధీ సెంటినరీ హాల్‌లో స్పోర్ట్స్ మీట్ ఏర్పాట్లను పరిశీలించి పోటీలకు డ్రా తీశారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రతినిధులు తెలిపారు.

క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నీఈ కాలనీలో బ్యాడ్మింటన్ కోర్టు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, ఫిబ్రవరి 4: క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఆదివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ సీఈ కాలనీలో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ బ్యాడ్మింటన్ కోర్టు పనులను స్థానిక క్రీడాకారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే పనులు పూర్తి చేసి క్రీడాకారులకు బ్యాడ్మింటన్ కోర్టు అందుబాటులోకి తెస్తామన్నారు. అనంతరం పలువురు క్రీడాకారులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. చంద్రమోహన్, కరణ్ రావు, సతీశ్‌రావు, సునీల్ రెడ్డి, జీఎస్ రావు, జ్యోతి కిరణ్, విజయానంద్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిన మోదీ సర్కార్..

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 : అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశం ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు దేబుశేషు బర్మన్, జాతీయ ప్రధాన కార్యదర్శి పులినిల్లా స్టాన్లీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ మత్స్యకారులకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందన్నారు. ప్రధాని మోదీ పాలనలో మరింత పేదరికంలో మత్స్యకారులు నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 16న నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్‌కు మత్స్యకారుల సమాఖ్య మద్దతిస్తున్నట్లు తెలిపారు.



మంత్రి కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య

పంచాయతీరాజ్ రిజర్వేషన్లు 50శాతానికి పెంచాలి

గోల్నాక, ఫిబ్రవరి 4 : పంచాయతీరాజ్ శాఖలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు, కార్పొరేటర్ వాటాల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన 50శాతం రిజర్వేషన్లు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య కోరారు. ఈ మేరకు ఆదివారం సచివాలయంలో ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాం లో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 22 శాతానికి తగ్గించారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో గుజ్జ కృష్ణయ్య, భరత్, నీల వెంకటేశ్, సత్యం, రాజేందర్, రామకృష్ణ, జయంతి, బలరామ్, శివ, అరవింద్, రాకేశ్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి..

సమావేశంలో మాట్లాడుతున్న హేమలత

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 : కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరుపతల పెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎఎం), తెలంగాణ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు హేమలత, వెంకట్, సాగర్ మాట్లాడుతూ గత పదేండ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పండించిన పంటకు మద్దతు ధర అందించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. 16న నిర్వహించనున్న గ్రామీణ బంద్‌లో ప్రజలంతా పాల్గొని విజయంతం చేయాలని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు వెంకట్‌రాములు, పాలడుగు భాస్కర్, ప్రసాద్, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించాలి

ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించడానికి ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు ముందుకు రావాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం కార్వాన్ సబ్జిమండి జెండా మైదాన్‌లో డాక్టర్ ఫైజాన్ అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పాల్గొని మాట్లాడారు. అనంతరం డాక్టర్ ఫైజాన్ అజీజ్ ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు శైలెందర్‌సింగ్(కాలియా పహిల్వాన్), మీర్ ముస్తఫా అలీ, అజహర్, ఖదిర్, ఇమ్రాన్, జుబెర్, అఫ్రోజ్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం ఫిబ్రవరి 4

బీసీ ఐక్యవేదిక అధ్యక్షురాలిగా కరుణశ్రీ

కరుణశ్రీకి నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్. కృష్ణయ్య

ముషీరాబాద్, ఫిబ్రవరి 4: తెలంగాణ బీసీ ఐక్యవేదిక మహిళా అధ్యక్షురాలిగా కొంగ కరుణశ్రీ నియమితులయ్యారు. ఆదివారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన మహిళా సంఘాల సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఈ మేరకు ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ మహిళలకు అన్ని రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, ఆ దిశగా మహిళలు సంఘటితమై పోరాడాలన్నారు. జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్న కేంద్రంపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, రాజేందర్, వెంకటేశ్, నిరంజన్, బాలయ్య, నిఖిల్, రేణు పాల్గొన్నారు.

సన్మానం..

నారాయణగూడలోని భారత్ కళాశాలలో ఆదివారం త్రిపుర గవర్నర్ ఇందసేనా రెడ్డి అభినందన సభ జరిగింది. భారత్ కళాశాల చైర్మన్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఓయూ మాజీ వీసీ ప్రొఫెసర్ తిరుపతిరావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, రేణుకరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, పాం డురంగయ్య, తదితరులు పాల్గొన్నారు. – గోల్నాక, ఫిబ్రవరి 4

సికింద్రాబాద్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుండు జగదీశ్ బాబును చిక్కడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో గుండు జగదీశ్‌బాబు మాట్లాడుతూ గంగపుత్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, పాక రవిప్రసాద్, గుండు సురేందర్, వెంకటేశ్, రాజ్‌కుమార్, రాజు, శంకర్, రమేశ్, రాజు, జ్ఞానేశ్వర్, సుజాత, ధనలక్ష్మి, సుమలత, శివరంజని, భారతి, తదితరులు పాల్గొన్నారు. – చిక్కడపల్లి, ఫిబ్రవరి 4

ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ హోదా కల్పించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 : ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా హోదా కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు భూపాల్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఆరోగ్య మిత్రల రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ అరోగ్య మిత్రల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. సంఘం అధ్యక్షుడు గిరి యాదయ్య మాట్లాడుతూ ఆరోగ్య మిత్రలకు రూ. 35వేల వేతనం తోపాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. కుమార్, నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ హరినారాయణ

పేదలకు దుప్పట్లు పంపిణీ

ముషీరాబాద్, ఫిబ్రవరి 4: ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్ గోషాల వద్ద నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్స్ హరినారాయణ, మహేంద్రకుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పేదలకు దుప్పలు, రగ్గులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యను ముందుగా గ్రహించడమే క్యాన్సర్ నివారణకు సులువైన మార్గమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తతో వ్యవహరించాన్నారు. కార్యక్రమంలో సీహెచ్ గోపాలకృష్ణ, జగన్నాథం, బి.వినయ్, స్వరూపా రాణి, పద్మాకమలాకర్, కృష్ణవేణి, లింగయ్య, సరోజిని, వనిత, తదితరులు పాల్గొన్నారు.

మఖ్దూం మొహినుద్దీన్‌కు ఘన నివాళి

మఖ్దూం మొహినుద్దీన్‌కు నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్ బోస్

ముషీరాబాద్, ఫిబ్రవరి 4: తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కవి మఖ్దూం మొహినుద్దీన్ జయంతి వేడుకలు ఆదివారం ట్యాంక్‌బండ్‌పై ఘనంగా జరిగాయి. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీఎస్ బోస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ ఛాయాదేవి, కమతం యాదగిరి, బి.స్టాలిన్, తదితరులు మొహినుద్దీన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొహినుద్దీన్ గొప్ప కవి అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీకాంత్, నళిని, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ వేదాచలంకు నివాళి

ఎన్‌టీ వేదాచలం సంస్మరణ సభలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆబిడ్స్, ఫిబ్రవరి 4 : ప్రొఫెసర్ వేదాచలం విద్యాబోధనతో ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచారని పలువురు కొనియాడారు. హనుమాన్‌టెక్డీలోని ప్రగతి మహా విద్యాలయ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన ప్రొఫెసర్ ఎన్‌టీ వేదాచలం సంస్మరణ సభ విద్యాలయ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగింది. వేదాచలం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూర్వ విద్యార్థులు బంగారు సుధీర్‌కుమార్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, డాక్టర్ విజయనిర్మల, సీనియర్ జర్నలిస్టు జి. రమేశ్, ప్రముఖ యూట్యూబర్ దేవికాభట్నాకర్, మధుసూధన్, అమరేందర్, సంజీవ్ విశ్రా, విమల్‌షా, శ్యామ్‌యాదవ్, రాకేశ్ అగర్వాల్, ప్రొఫెసర్లు మోహన్‌నాయుడు, అచ్చలపతి, విశ్వనాథం, చెన్నప్ప, వెంకటరాయలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 4 : ఉన్నత విద్యనభ్యస్తున్న కీసర మండలం రాంపల్లికి చెందిన హర్షిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి ఓ ప్రైవేటు దవఖానలో చికిత్స పొందుతున్నది. ఐసీయూలో ఉన్న ఆమెకు మెరుగైన వైద్యం అందించడానికి శ్రీజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల నుంచి లక్ష రూపాయలు సేకరించారు. ఆదివారం ఫౌండేషన్ సభ్యులు సూర్యమూర్తి, భారతి, శ్రీకర్ తదితరులు హర్షిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసి సేవాగుణాన్ని చాటుకున్నారు.

'సింధు'లో కాన్వొకేషన్ డే..

మెహిదీపట్నం ఫిబ్రవరి 4 : మెహిదీపట్నం సింధు మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం విద్యార్థినులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ డాక్టర్ రాములు, సింధు కాలేజ్ వ్యవస్థాపకుడు రామారావు, అధ్యక్షుడు వెంకటాచలపతి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కవితారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుబాబు పట్టాలు అందజేశారు.

వార్షికోత్సవం..

రవీంద్రభారతి, ఫిబ్రవరి 4 : హబ్సిగూడలోని బచ్‌పన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బచ్‌పన్ స్కూల్ డైరెక్టర్ కల్పాన చిలక, శివకుమార్ చిలక జ్యోతి ప్రజ్వలనం వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ ఎస్.శేఖర్, బచ్‌పన్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

● చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 : నల్లకుంట టైం కిడ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అహూతులను అలరించాయి. టైం కిడ్స్ హెడ్ శ్రీదేవి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

గోల్నాక, ఫిబ్రవరి 4 :గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో రూపొందించిన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం అంబర్‌పేటలో ఆవిష్కరించారు.

కూచిపూడి నృత్యం..

అమృత ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం కూచిపూడి నృత్యాంజలి కార్యక్రమం నిర్వహించారు. నృత్య గురువు కె. సాయిగీత శిష్య బృందం పలు నృత్యాంశాలను ప్రదర్శించి నాట్య కుసుమం అవార్డులను గెలుచుకున్నారు. ఆహూతులచే ప్రశంసలు అందుకున్నారు.

– తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 4

అంబర్‌పేట ఇండోర్ స్టేడియం వేదికగా జరుగుతున్న వాలీబాల్ టోర్నీలో ప్లేయర్లను పరిచయం చేసుకుంటున్న భారత మాజీ వాలీబాల్ ప్లేయర్ కిరణ్‌రెడ్డి

కుష్టువ్యాధిపై అవగాహన

మెహిదీపట్నం ఫిబ్రవరి 4 : కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్ ఇబ్రహీంబాగ్‌లో ఆదివారం కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టువ్యాధి నిర్మూలన ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ నిర్మల, సంఘ సేవకులు సిరుగుమల్లె రాజువస్తాద్, స్థానిక నాయకుడు రాజు, తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

సైన్స్ సంబురాలు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 : జన విజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో చెకుముఖి జిల్లా స్థాయి సైన్స్ సంబురాలను ఆదివారం చిక్కడపల్లి న్యూఎరా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, చిక్కడపల్లి సీఐ సీతయ్య పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు, బహుమతులను వారు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వేదిక రాష్ట్ర కార్యదర్శి రాజా, నగర నాయకులు లింగస్వామి, మాణిక్యాలరావు, విద్యాసాగర్, భీమేశ్వర్, సాయిరెహమాన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను వెంటనే అమలు చేయాలి

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 4 : శాసనసభ ఎన్నికల సందర్భంగా ముదిరాజ్ కులానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ చైతన్య వేదిక డిమండ్ చేసింది. బీసీ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ ఏలోకి చేర్చాలన్నారు. నామినేటెడ్, చైర్మన్ పదవులను కేటాయించాలని కోరారు. సమావేశంలో చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి గంజి ఉదయ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బ్రహ్మం, జాయింట్ సెక్రటరీ సురేశ్, కార్యవర్గ సభ్యులు సాయికిరణ్, పలు జిల్లాల సభ్యులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి జాగరణ సేవా సమితి కార్యవర్గం

కార్వాన్, ఫిబ్రవరి 4 : రానున్న మహాశివ రాత్రిని పురస్కరించుకొని రహీంపురాలోని సత్తెన్న గల్లీ శివాలయానికి మహాశివరాత్రి జాగరణ సేవా సమితి నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా జీఎన్ ప్రకాశ్‌రావు, అధ్యక్షుడిగా మాడిశెట్టి సదానందగుప్తా, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రంజన్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పి. రంజిత్‌కుమార్, కోశాధికారులుగా బి. లక్ష్మీనారాయణవర్మ, రాజేందర్‌సింగ్, ఉపాధ్యక్షులుగా తోట శ్రవణ్‌కుమార్, సచిన్ సింగ్, ప్యాట రాజ్‌కుమార్, జనగామ పాండు, తాడిశెట్టి నవీన్ ఆనంద్, రాజేందర్, లక్ష్మీనారాయణ, టిక్‌లీవాలే బాగేశ్ సింగ్, నర్సింగ్‌రావు ఎన్నికయ్యారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

అబిడ్స్, ఫిబ్రవరి 4 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు, గ్రంథాలయ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో చేసిన దరఖాస్తులకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని గోషామహల్ నియోజకవర్గ ప్రజలు ఆదివారం ఆయనకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇప్పటివరకు చేయలేదన్నారు. ఇప్పటికైనా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్టపరిహారం చెల్లించాలి

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

బస్తీవాసుల దీక్షకు మద్దతు తెలుపుతున్న రాజ్యసభ సభ్యుడు కే. లక్ష్మణ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 4 : స్వామి వివేకానందనగర్ బస్తీలో నివాసం ఉంటున్న పేద దళితుల ఇండ్లను కూల్చివేయడం దారుణమని, రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానంద్ నగర్ బస్తీలో వారం రోజుల క్రితం రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు పేదల ఇండ్లను కూల్చివేశారు. దాంతో తమకు న్యాయం చేయాలని బాధితులు నిరాహార దీక్ష చేపట్టారు. ఆదివారం రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ బస్తీ వాసుల దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. కోర్డు ఉత్తర్వుల పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం నగర పూర్వ అధ్యక్షుడు వినయ్‌కుమార్, రమేశ్‌రామ్, ఉమేశ్, రత్న సాయిచంద్, బస్తీ వాసులు ఎంబీ కృష్ణ, జాన్, నరేశ్, జ్ఞానేశ్, ఆనంద్, పూజ, కన్యకుమారి, భారతి, సువర్ణ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సీపీఎం మద్దతు

పేదల ఇండ్లను అక్రమంగా కూల్చివేసిన అధికారులు ముషీరాబాద్ నియోజకర్గంలోనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని సీపీఎం నియోజకవర్గం కార్యదర్శి దశరథ్ డిమాండ్ చేశారు. బాధితుల దీక్షకు దశరథ్ మద్దతు తెలిపి మాట్లాడుతూ న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
I.A.NO. 370 OF 2023 & I.A.NO. 371 OF 2023 & I.A NO. 372 OF 2023 & I.A NO. 373 OF 2023
IN
OS.NO. 453 OF 2023

BETWEEN:
Aisha Talat
Rep By GPA Holder Mohammed Arshad Khan
.... Petitioner/Plaintiff
And
Indica Homes Pvt Ltd And Others
.... Respondents/Defendants

To
1. Kaluva Sudhakar Reddy S/o K. Raghuma Reddy Aged 63 years, Occ: Business, R/o Flat No. 502, 5th Floor, Gokul Apartments, Ashok Nagar, Hyderabad.
2. Athammakuri Aparna W/o A. Gopal Aged 46 years, Occ: House Wife, R/o H.No. 6-8-102, Kattedhan, Near Swapna Theatre, Rajendra Nagar Mandal, Hyderabad.
.... Respondents No.5 & 6/Defendants No.5 & 6

The Petitioner/Plaintiff has filed the above I.A.s for Order 39 Rule 1 & 2 of C.P.C Interfering with peaceful possession And Order 39 Rule 1 & 2 Stay Proceeding In E.P.No. 24 of 2019 Prl Senior civil judge, R.R.District And Order 39 Rule 1 & 2 Alienating or Creating Any Charge over the petition Schedule And Order 39 Rule 1 & 2 Suspension Judgement AND Decree In OS.No. 712 of 2003 III Addl Senior Civil Judge, R.R. District against you and the said matter is posted to 28.02.2024 for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- S. NAGESH REDDY, ADVOCATE
Flat No. 101 & 102, #6-3-663/7/6, Jaffar Ali Bagh, Somajiguda , Hyderabad – 500 082.